# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 210
పేజీలు : 08 | వెల: రూ.5/-
బుధవారం
మే 21, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## జాతీయ క్రీడల్లో రాణించిన మహిళ కానిస్టేబుల్

- అభినందించిన సీపీ సన్ ప్రీత్ సింగ్

8లో..

# ప్రారంభానికి.. వేళాయె

- వరంగల్ రైల్వేస్టేషన్ లుక్ మారింది
- రూ.25.41 కోట్లతో అభివృద్ధి
- అమృత్ భారత్ స్టేషన్ పథకంతో మారిన రూపు రేఖలు
- ఉదయం 9.30 గంటలకు వర్చువల్ గా ప్రారంభించనున్న ప్రధాని



వివరాలు2లో..



వరంగల్ రైల్వే స్టేషన్ రూపురేఖలు మారిపోయాయి. 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' కింద రూ. 25.41 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. స్టేషన్ తూర్పు భాగం చారిత్రక కాకతీయ వాస్తుశిల్పంను పోలి ఉండేలా రూపొందించారు. పశ్చిమ భాగంలో విశాలమైన కాన్ కోర్స్, ఒక జనరల్ వెయిటింగ్ హాల్, ఒక ఉన్నత తరగతి వెయిటింగ్ హాల్ ను నిర్మించారు. అదే విధంగా ప్రయాణికుల సౌకర్యార్థం మూడు లిఫ్టులు, నాలుగు ఎస్కలేటర్లు, ర్యాంపులతో 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి, మెరుగైన ల్యాండ్ స్కేపింగ్, ముఖభాగం రంగు రంగుల విద్యుత్ దీపాలతో వరంగల్ రైల్వే స్టేషన్ ఆకట్టుకుంటోంది. దీంతో దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రైల్వే స్టేషన్లలో వరంగల్ ఒకటిగా ప్రాధాన్యం సంతరించుకోనుంది. అత్యాధునిక సౌకర్యాలతో ముస్తాబైన వరంగల్ రైల్వే స్టేషన్ ను దేశ ప్రధాని నరేంద్ర మోడీ మే 22వ తేదీ ఉదయం 9.30 గంటలకు వర్చువల్ గా ప్రారంభించనున్నారు. ఇందుకుగాను వరంగల్ రైల్వే స్టేషన్ ను అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. – వరంగల్ వాయిస్ ప్రతినిధి



8లో..

## యుద్ధప్రాతిపదికన డిసిల్టింగ్

క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్

## మారణహోమాన్ని ఆపాలి

- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
- శాంతి చర్చల కమిటీ చైర్మన్ జస్టిస్ చంద్ర కుమార్




8లో..



8లో..

## వర్షాలతో అప్రమత్తమైన ప్రభుత్వం

- ధాన్యం తడువకుండా చర్యలు చేపట్టాలంటూ హుకుం
- ఖిలా వరంగల్, పర్వతగిరిలోని కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

# ప్రారంభోత్సవానికి.. వేళాయే



- వరంగల్ రైల్వేస్టేషన్ లుక్ మారింది
- రూ.25.41 కోట్లతో అభివృద్ధి
- అమృత్ భారత్ స్టేషన్ పథకంతో మారిన రూపు రేఖలు
- ఉదయం 9.30 గంటలకు వర్చువల్ గా ప్రారంభించనున్న ప్రధాని

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** ప్రయాణికులకు సరికొత్త అనుభూతితో పాటు మెరుగైన సౌకర్యాలను అందించాలన్న లక్ష్యంతో భారతీయ రైల్వే పలు రైల్వే స్టేషన్లలో ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' ను తీసుకొచ్చింది. ఈ పథకానికి తెలంగాణలోని వరంగల్ రైల్వే స్టేషన్ ను ఎంపిక చేశారు. ఈ పథకంలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ రూపురేఖలను మార్చేలా రైల్వే శాఖ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. ఇందుకు అనుగుణంగా.. పనులను చేపట్టి పూర్తి చేసింది.

### రూ.25.41 కోట్లతో అభివృద్ధి..

అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ లో భాగంగా రైల్వే శాఖ మంజూరు చేసిన రూ.25.41 కోట్లతో వరంగల్ రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా ఇప్పటికే మేజర్ పనులన్నీ పూర్తికాగా, చిన్న చిన్న పనులు పురోగతిలో ఉన్నాయి. రైల్వే స్టేషన్ లోని ప్రధాన ద్వారాన్ని పునరుద్ధరించారు. స్టేషన్ మందు భాగంలో కాకతీయ కళాతోరణాన్ని ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు ఎప్పటికప్పుడు సమాచారం తెలిసే విధంగా బోర్డులను కూడా ఏర్పాటు చేశారు. ఒక జనరల్ వెయిటింగ్ హాల్, ఒక ఉన్నత తరగతి వెయిటింగ్ హాల్ ను అత్యాధునిక హంగులతో నిర్మించారు. కొత్త ఫర్నిచర్ ను ఏర్పాటు చేశారు. మరోవైపు పార్కింగ్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. పునరుద్ధరణ పనుల్లో భాగంగా టికెట్ కౌంటర్లతో పాటు యంత్రాలను కూడా సిద్ధం చేశారు. అధిక సంఖ్యలో ప్రయాణికులు వచ్చినప్పటికీ ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఆధునాతమైన నాలుగు ఎస్కులేటర్లు, మూడు లిఫ్టులను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి, పైకప్పు, మరుగుదొడ్లు, వెయిటింగ్ హాల్, పార్కింగ్, పచ్చదనం తదితర పనులు పూర్తి చేశారు.

### రేపే ప్రారంభం..

వరంగల్ రైల్వే స్టేషన్ కాజీపేట–విజయవాడ సెక్షన్ పరిధిలోని అతి ముఖ్యమైన రైల్వే స్టేషన్ లలో ఒకటి. రోజుకు సగటున 30 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని అంచనా. ఇక్కడి వార్షిక ఆదాయం రూ.41 కోట్లుగా ఉంటుంది. ఇంతటి ప్రాముఖ్యం కలిగిన వరంగల్ రైల్వే స్టేషన్ అత్యాధునికమైన హంగులతో ప్రారంభానికి ముస్తాబైంది. ఈ నెల 22న గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించనున్నారు.


### అత్యాధునిక హంగులు ..




**గంటా రవికుమార్, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు**

వరంగల్ అమృత్ స్టేషన్‌లో మెరుగైన సౌకర్యాలతో ప్రయాణికుల ప్రయాణ అనుభవాన్ని సులభతరం చేయడంతో పాటు ఈ ప్రాంత ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశంలోని 103 రైల్వే స్టేషన్లను సరికొత్త హంగులతో అభివృద్ధి చేశాం. అందులో భాగంగా తెలంగాణ లోని వరంగల్, కరీంనగర్, బేగంపేట రైల్వే స్టేషన్లను అత్యాధునికంగా తీర్చిదిద్దాం. వీటిని గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించనున్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ లో నిర్వహించనున్న కార్యక్రమానికి బీజేపీ శ్రేణులు, బీజేపీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, అభివృద్ధిని ఆకాంక్షించేవారంతా అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని గంటా రవికుమార్ కోరారు.










# రాజీవ్ గాంధీ ఆశయాలు కొనసాగిస్తాం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహించారు. భారత దేశ ఐటీ రంగానికి ఆధ్యులు, భారతరత్న, దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా.. మహనీయుడీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అందరూ స్వర్గీయ రాజీవ్ గాంధీకి నివాళులర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడారు. భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు రాజీవ్ గాంధీ అని మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు. భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు, ఆయన పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులు, దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారని చెప్పారు. మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మాజీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, గారే భిక్షపతి, ఊల్లేంగుల నర్సయ్య, మండల యూత్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్, పీరని ప్రవీణ్, సుదర్శన్ రెడ్డి, కందుకూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతిని 'ఉగ్రవాద వ్యతిరేక దినం'గా పాటిద్దాం



◆ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. నవ భారత నిర్మాత, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హనుమకొండ సుబేదారిలోని వర్ధన్నపేట ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ వర్ధంతి రోజును 'ఉగ్రవాద వ్యతిరేక దినం'గా పాటిస్తున్న మనమంతా ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో ఐక్యంగా పోరాడుతూ, దేశంలో శాంతి, సామరస్యాన్ని కాపాడటానికి ప్రతిజ్ఞ తీసుకుందామని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి



● కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్

**వరంగల్ వాయిస్, హుజురాబాద్ :** దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్పనేత రాజీవ్ గాంధీ అని, దేశం కోసం వారి చేసిన సేవలు మరువలేనివని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని బస్ డిపో క్రాస్ వద్ద గల ఆయన విగ్రహానికి ప్రణవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి అందరికీ విద్యను అందించారని, జవహర్ నవోదయ విద్యాలయాలను ప్రారంభించి ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేశారని, ఇప్పటికీ టెక్నాలజీ వ్యవస్థ ముందుకు పోతుందంటే అది రాజీవ్ గాంధీ తీసుకున్న కృషి అని అన్నారు. దేశంలోని పరిశ్రమలకు రాయితీలను కల్పించి అనేక సంస్కరణలను తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, హుజురాబాద్ టౌన్, మండల అధ్యక్షులు తిరుపతి, కిరణ్, హుజురాబాద్ టౌన్, మండల మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ, పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి–స్వామి రెడ్డి, డైరెక్టర్లు, హనుమాన్ దేవాలయ చైర్మెన్ శంకర్, డైరెక్టర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ విజయ్, చెల్పూర్ మాజీ సర్పంచ్ మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు, దశరథం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కొండా దంపతులు ఆదేశం మేరకు మహాత్మా గాంధీ హాస్పిటల్ లో మెడికల్ వార్డులో అన్ని వార్డుల్లో పేద రోగులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజ్, మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మావతి–భాస్కర్, టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్, స్థానిక కార్పొరేటర్ తేజస్వి శిరీష్, సకినాల రజనీకాంత్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వారికే దక్కుతున్నారు. గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్, మడిపల్లి కృష్ణ, బాషా, పాక సదానందం, కత్తిరిశాల వేణుగోపాల్, జారతి రమేష్, మహమ్మద్ వాసీం, మోసిన్, మహమ్మద్, యాకూబ్ పాషా, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీకి ఘన నివాళి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత దేశ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతిని పురస్కరించుకొని వరంగల్ నగరంలోని మహాత్మా గాంధీ ఆసుపత్రి కూడలిలో గల స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ వెస్ట్ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మావతి–భాస్కర్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, తోట వెంకన్న, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, సిటీ యూత్ అధ్యక్షుడు సలీం, మాజీ కార్పొటర్లు తత్తరీ లక్ష్మణ్, దామెర సర్వేషం, బిళ్ల శ్రీకాంత్, జన్ను అరుణ్, జన్ను రవి, తాడిశెట్టి విద్యాసాగర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంటల రాజు, సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, చాగంటి శ్రీనివాస్, బోలుగొడ్డు శ్రీనివాస్, జింజిరాల వేణు, ఎండీ.ఇమ్రాన్, భైరబోయిన చంద్రమౌళి, సందెలా దామోదర్, తిరుపతి, అరెల్లి రవి, సేవాదల్ రాంసింగ్, మోహన్, జన్ను వేణు, బూర నటరాజు, బాలరాజు, మార్త ఆంజనేయులు, ప్రభాకర్, ఈగ శంకర్, వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాంధీల కుటుంబం..త్యాగాల కుటుంబం



**వరంగల్ వాయిస్, ములుగు :** జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ విచ్చేసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తం దానం చేశారు. ఆధునిక భావాలు, నిర్ణయాత్మక శక్తి కలిగిన రాజీవ్‌గాంధీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాని అని ప్రపంచంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా, రాష్ట్ర, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
బుధవారం, మే 21, 2025

# పేద వర్గాల అనుకూల ప్రభుత్వం కాంగ్రెస్

- ◆ ప్రతీ హామీని నిలబెట్టకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి
- ◆ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పుభారం ఉన్నా, పేదల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో బుధవారం 59లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించిన నాలుగు సీసీ రోడ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో 12లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ అంగన్వాడీ భవనాన్ని ఆరు నెలలలో పూర్తి చేయాలని, 12లక్షల నిధులు సరిపోకపోతే అదనపు నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ధర్మసాగర్ గ్రామంలో మోడల్ కాలనీ, ఎస్సీ కాలనీలలో రోడ్లు, డ్రైన్లు నిర్మించాల్సిన అవసరం ఉందని త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పేద ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్





ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతొ ఉదరగొట్టిందని కానీ, ఒక్క ఇల్లు ఇవ్వలేదని ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే ఏడాదిలో 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లను ఖర్చు చేస్తుందని తెలిపారు. పేద ప్రజలకు, నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని స్పష్టం చేశారు. ధర్మసాగర్ గ్రామానికి 68 ఇల్లు మంజూరు అయ్యాయని, ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. మంజూరు అయిన రెండు నెలలలో ఇంటి నిర్మాణం చేపట్టకపోతే మంజూరు రద్దు అవుతుందని తెలిపారు. అలాగే ఇంటి నిర్మాణం 600 అడుగుల లోపు ఉండాలని, 600 అడుగులు దాటితే బిల్లులు రావడం ఇబ్బంది అవుతుందని తెలిపారు. రైతు రుణ మాఫీ, సన్నాలకు 500 బోనస్, రైతు భరోసా పథకాలతో పాటు  రాష్ట్ర వ్యాప్తంగా కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇలాంటి గొప్ప ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మీ అందరి ఆశీర్వాదలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెపా పిలుస్తోంది..

### రాష్ట్ర కార్యదర్శి రవి ముదిరాజ్



**వరంగల్ వాయిస్, పరకాల :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో ముదిరాజ్ సింహ గర్జన చైతన్య ర్యాలీని విజయవంతం చేయడానికి చేయి చేయి కలుపుదాం కలిసికట్టుగా సమష్టి కృషితో సభను సక్సెస్ చేద్దామని పరకాల పట్టణంలో మెపా రాష్ట్ర కార్యదర్శి తాళ్ల రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెపా పిలుస్తోంది ప్రతి గడప నుంచి సభకు వెళ్దాం.. ముదిరాజ్ ల బలం, బలగాన్ని చూపిద్దామని పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ మన హక్కులను సాధించడానికి రాజకీయ పార్టీలకు ఓట్లప్పుడే మనం గుర్తుకు వస్తున్నాం, ఆ తర్వాత మనం వారికి గుర్తుకు రావట్లేదని, ముదిరాజ్ లకు అధిక ప్రాధాన్యం ఇవ్వట్లేదని, ముదిరాజ్ లను బీసీ–ఏలో చేర్చాలని, మేమెంతో మాకంత రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. 75శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు ఇవ్వాలని, రాబోయే స్థానిక ఎన్నికలలో ముదిరాజ్ లకు టికెట్స్ కేటాయించాలని తెలిపారు.

## సరస్వతీ పుష్కరాల్లో డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి తన సతీమణి సుధేష్ణ, కుటుంబ సభ్యులతో కలిసి కాళేశ్వరం వద్ద పవిత్ర అంతర్వాహిని సరస్వతీ నదిలో పుష్కర స్నానాన్ని ఆచరించారు. ఈ పుణ్య సందర్భంలో వారు సరస్వతీ నదీమ తల్లిని ప్రార్థించి, సమాజ శ్రేయస్సు, ప్రజల ఆరోగ్యం, దేశాభివృద్ధి కోసం మనస్ఫూర్తిగా ప్రార్థనలు చేశారు. అలాగే కాళేశ్వర ముక్తీశ్వర స్వామి కటాక్షం ప్రతి కుటుంబంపై ప్రసరించాలని ఆకాంక్షించారు. స్నానానంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. డా.విజయచందర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్యాత్మికత, భక్తిశ్రద్ధ భక్తజనాల్లో ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “సరస్వతీ పుష్కరాలలో పాల్గొనడం ఒక పుణ్య సందర్భం. ఇది భౌతిక, ఆధ్యాత్మిక శుద్ధిని తీసుకొస్తుంది. ఈ సమయంలో ప్రతి ఒక్కరూ తీరాఅంతర్యాణంతో దేశం, సమాజం పట్ల తమ బాధ్యతను గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## బాటసారులకు రస్నా పంపిణీ




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** లక్ష్మీ గణపతి పరపతి సంఘం నిర్వహిస్తున్న చలివేంద్రం వద్ద బుధవారం వివేకానంద యోగా సేవా సంస్థ అధ్యక్షుడు కూరపాటి సుదర్శన్ జన్మదినం సందర్భంగా వారి కుమారుడు కూరపాటి రాజేష్ బాటసారులకు ప్రజలకు చల్లని రస్నా ను పంపిణీ చేశారు ఈ సందర్భంగా లక్ష్మీ గణపతికార్యవర్గ సభ్యులు కూరపాటి రాజేష్ కు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ గణపతి పరపతి సంఘం అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్, కోశాధికారి దుస్సా కృష్ణ, ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, సలహాదారుడు వంగరి రవి, సహాయ కార్యదర్శి పసునూటి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు గాజుల రాజేష్, వంగ ఐలయ్య, అరకుల శ్రీనివాస్, కూరపాటి సతీష్ కుమార్, కోట నరేష్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన హిందూ సమితి చేయూత



**వరంగల్ వాయిస్, మట్టెవాడ :** సనాతన హిందు సేవా సమితి ఎటువంటి ఆధారం లేక ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వరంగల్ మట్టెవాడకు చెందిన రెండు కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసరాలు అందించారు. రుద్ర తార బాయ్, అయిత భాగ్యలక్ష్మి ఈ కార్యక్రమం లో మన గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు, మేకల శశికాంత్, కొండపర్తి శ్రీకాంత్, మంద యాకుబ్ రాజ్, బెలిదే రాజేశ్వర్, రవి పాల్గొన్నారు.

## టీ వ్యాపారికి సన్మానం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** రామన్నపేటలోని డాక్టర్.ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ టీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గత 30 సంవత్సరాల నుంచి టీ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న వేల్పుల రవిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు వరంగల్ బస్ స్టాండ్ లో టీ వ్యాపారం గుమస్తాగా పని చేస్తూ రామన్నపేటలో గత 12 సంవత్సరాల నుంచి సొంతంగా టీ కొట్టు ఏర్పాటు చేస్తూ అందరి మనల్ని పొందుతూ టీ వ్యాపారం చేస్తూ సంసార జీవనం జరుపుతున్నారు. ఈ సందర్భంగా వారికి ఆశీస్సులు, అలాగే భవిష్యత్తులో ఇంకా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ డాక్టర్.ఏ. రాజేంద్రప్రసాద్ తో పాటు ఆర్గనైజర్ శ్రవణ్, మెంబర్స్ పడిశాల రాజు, కోఆర్డినేటర్ మోహన్ వారణాసి, రాజేష్, శైలజ, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## మేకల నీలమ్మకు విశారదన్ నివాళి



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన మేకల సుమన్ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా రీజియన్ ఇంచార్జి తల్లి మేకల నీల గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ బుధవారం కౌకొండ గ్రామంలోని సుమన్ ఇంటికి వచ్చి నీలమ్మ పార్థివదేహానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. సుమన్ కుటుంబానికి ధైర్యం చెప్పి మనోధైర్యంతో ఉండాలని ధర్మసమాజ్ పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందని వారిలో మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జాగృతి సంఘం, రాష్ట్ర నాయకులు దామెర ఉపేందర్, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు చుక్క రత్నాకర్, మండల అధ్యక్షులు కోడెపాక ప్రతాప్, ఉపాధ్యక్షులు ప్రవీణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు, దిలీప్, ఉమ్మడి వరంగల్ జిల్లా స్టూడెంట్ యూనియన్ ఇంచార్జ్ పూరెల్ల విష్ణు, మహేష్, సూర్యం పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ వితరణ




**వరంగల్ వాయిస్, వరంగల్ :** సీమకుర్తి రామకృష్ణ సత్యనారాయణ తన పుట్టినరోజు సందర్భంగా న్నిబుధవారం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి, ముగ్గురు కుమార్తెలు ఉన్న ధనలక్ష్మి అనే పేద వితంతు మహిళకు జీవనోపాధి కోసం కుట్టు మిషన్ ను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమం వారి పిల్లలు చదువుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, శివనగర్‌లో నిర్వహించబడింది. ఈ సత్కార్యాన్ని హెల్పింగ్ హాండ్ సొసైటీ ఆధ్వర్యంలో బొగ్గారపు రామకృష్ణ సమన్వయంతో నిర్వహించారు.  ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాక విజయకుమార్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రంగాచారి, బుచ్చా చారి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరంతో మేలు




**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వేసవి శిక్షణ శిబిరంలో ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొని వివిధ ఆటలతో పాటు క్రాఫ్ట్  డ్రాయింగ్ కరాటే శిక్షణలో పాల్గొనడం ఎంతో అభినందనీయమని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. బుధవారం కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు రావూరి మాధవి అధ్యక్షతన జరిగిన సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మరుపల్ల రవి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం తలపెట్టిన వేసవి ఉచిత శిక్షణ శిబిరాలు ఎంతోమంది విద్యార్థులకు మేలు జరుగుతుందని విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రావూరు మాధవి, ఆఫ్ చైర్మన్ గాడి పెల్లి పద్మ, ఉపాధ్యాయులు కరుణకుమారి, భిక్షపతి, అనిల్, పరమేశ్వర్, రమేష్, అశోక్, గంగాధర్ తిలక్, విశ్వప్రసాద్, ప్రగతి కుమార్, చారి, మురళి షా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# టీజేఎఫ్ రజతోత్సవాన్ని జయప్రదం చేయాలి



- వరంగల్ జిల్లా నుంచి భారీగా తరలి వెళదాం
- గోడపత్రికలను ఆవిష్కరించిన యూనియన్ నేతలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ జర్నలిస్టు ఫోరం (టీజేఎఫ్) 25వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడానికి మే 31న హైదరాబాద్ జలవిహార్‌లో రజతోత్సవాలు నిర్వహించనుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వరంగల్ జిల్లా నుంచి పెద్దఎత్తున జర్నలిస్టులు పాల్గొనాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (H-143) జిల్లా అధ్యక్షుడు కోరుకోప్పుల నరేందర్, కార్యదర్శి వాంకిడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. 2001, మే 31న స్థాపితమైన టీజేఎఫ్, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు జర్నలిస్టుల చారిత్రాత్మక పోరాటానికి మార్గదర్శిగా నిలిచిందని వారు తెలిపారు. రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్రను గుర్తుచేసేలా ఈ రజతోత్సవాలు నిర్వహించబడుతున్నాయని వెల్లడించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో "తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు" అనే నినాదం జన్మించిన ఓరుగల్లు, ఇప్పుడు మరొకసారి అదే చైతన్యాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉందని నేతలు అన్నారు. ఈ సందర్భంగా టీజేఎఫ్ రజతోత్సవాల గోడపత్రికలను వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, జాతీయ కార్యవర్గ సభ్యుడు మచ్చిక అరుణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి రాపెల్లి ఉపేందర్, తౌటి కామేశ్వర్, తాటిపల్లి నరేష్, డానియల్, అల్లం రాజేష్ వర్మ, ఉమేందర్, బండి రవి, ఎండీ అమీర్, భూసారపు వెంకటేశ్వర్లు, గిరగాని శ్రీనివాస్, సుధాకర్, వనం భాస్కర్, అర్రం సదానందం, రాజు, ప్రభాకర్, కృష్ణ, చందు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలతో ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలి



**వరంగల్ వాయిస్, జనగామ :** ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను కలియ తిరుగుతూ ఒక్కో విభాగం పనితీరును పరిశీలించి, వైద్యులకు తగిన సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది విధులకు సమయానికి రావాలని ఆదేశించారు. రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలని, వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రి లోపల, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. దవాఖానాలో చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ, వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వైద్యం సమయానికి అందిస్తున్నారా? లేదా? వైద్యులు ఎలా చూస్తున్నారు? వైద్య చికిత్సలు మంచిగా అందుతున్నాయా? ఔషధాలన్నీ ఆస్పత్రిలోనే ఇస్తున్నారా? అని ఆరా తీశారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కల్పిస్తోన్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే సీటీ స్కాన్ సేవలను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని, లాప్రోస్కోపీ సేవలు, డెంటల్ సేవల్లో భాగంగా రూట్ కెనాల్ సేవలను మరింతగా పెంచాలన్నారు. ఆసుపత్రిలో పలు విభాగాల్లోని ఏసీలను పునరుద్ధరించాలని, పూర్తిగా పనికిరాకుండా ఉంటే కొత్తవి అమర్చాలని ఆదేశించారు. యూడీఐడీ కేటాయింపు కోసం దివ్యాంగులను ఎక్కువ సేపు వరకు వేచి ఉండేలా చేయకుండా, వెంటవెంటనే వారిని పరీక్షించాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసిన లిఫ్ట్ ని తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విధంగా ఎంసీహెచ్ లో కూడా లిఫ్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ హెచ్ఓడీలు, వైద్యులతో సమావేశమయ్యారు. ఆస్పత్రిలో సమస్యల గురించి వైద్యులతో చర్చించారు. ఆస్పత్రిలో వైద్య పరికరాల కొరత లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని, ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య చికిత్సలతో పాటు మౌలిక వసతులను కూడా మెరుగుపరచాలని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తోన్న వైద్య కళాశాలను సందర్శించి, పర్యవేక్షించారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులను, విద్యార్థుల వసతి గృహం నిర్మాణంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రావు, డీఆర్డీవ వసంత, ఇతర సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సభ్యత్వాలపై చర్యలు తీసుకోవాలి

- ఎంసీపీఐ(యూ) నేత గడ్డం నాగార్జున



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** కాట్రపల్లి ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో అక్రమంగా సభ్యత్వం పొందిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన మాసబ్ ట్యాంక్‌లోని మత్స్యశాఖ భవన్‌లో రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డా. ఎస్.మురళీకృష్ణను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ "మా కాట్రపల్లి ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం (రిజిస్ట్రేషన్ నెం. M-333) 1997లో 51 మంది సభ్యులతో స్థాపించబడింది. మేమంతా ఊరి చెరువుల మీద ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులం. ప్రస్తుతం మత్స్యశాఖ రూపొందించిన ఓటర్ జాబితాలో క్రమసంఖ్య 1 నుండి 27 వరకు ఉన్న సభ్యులు కాట్రపల్లి గ్రామపంచాయతీకి చెందినవారు. కానీ, క్రమసంఖ్య 28 నుంచి 57 వరకు ఉన్న సభ్యులు భవాని గడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలోని శివశంకర్ నగర్ వాసులు. వారు మా సంఘ పరిధిలోకి చెందరు." అని వివరించారు. గతంలో సంఘ ఎన్నికలు 5-12-2019న జరిగినప్పుడు, అధ్యక్ష పదవిని దక్కించుకునే ఉద్దేశంతో ఎదురబోయిన సూరయ్య అనే వ్యక్తి సొసైటీ వాటాధనం పుస్తకం, రిజిస్ట్రేషన్ కాపీని దాచిపెట్టి, ఫోర్జరీ సంతకాలతో నకిలీ తీర్మానం చేసి, మత్స్యశాఖ అధికారుల సహకారంతో ప్రక్క గ్రామానికి చెందిన 30 మందికి సభ్యత్వాలు కల్పించారని ఆయన ఆరోపించారు. "వారు మా కులసంఘానికి గానీ, సంఘానికి గానీ చెందిన వారు కాదు. సూరయ్య, సురేష్, పోలు వెంకన్న, కుక్కల చెన్నమల్లు లాంటి వ్యక్తులు మా సంతకాలను ఫోర్జరీ చేసి చట్టాన్ని ఉల్లంఘించారు. అలాగే, 2021లో పనిచేసిన జిల్లా మత్స్యశాఖ అధికారి తీర్మాన పుస్తకాన్ని పరిశీలించకుండా నిర్లక్ష్యం వహించి సభ్యత్వాలు ఇచ్చారు. ఇటువంటి అధికారులు విధుల్లో కొనసాగకుండా తక్షణమే తొలగించాలి," అని గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. క్రమసంఖ్య 28 నుంచి 57 వరకు ఉన్న సభ్యులను ఓటర్ జాబితా నుంచి తొలగించి, సరికొత్తగా సవరణ చేసిన జాబితాతో ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఇది జరిగితేనే న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె మురళి, మాస్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# నంబాల కేశవరావు ఎన్ కౌంటర్ ను ఖండించండి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** గత కొన్ని నెలలుగా మధ్య భారత అడవుల్లో భారత ప్రభుత్వం "ఆపరేషన్ కగార్" పేరుతో హత్యాకాండను కొనసాగిస్తుంది. ఇవాళ ఉదయం నుంచి ఛత్తీస్ ఘర్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ లో ప్రభుత్వ బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు 25కి పైగా మృతి చెందారు. శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరింది. ఆపరేషన్ కగార్ ని ఆపివేయాలనీ, మేధావులు, ప్రజాస్వామిక వాదులు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు, అయినా కూడా నరేంద్రమోడీ, అమిత్ షాల బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పైగా నరమేధాన్ని తీవ్రతరం చేసింది. రోజూ ఈ దేశ పౌరులను హత్యలు చేస్తూ పోతుంది. అడవి నుంచి ఆదివాసీలను ఖాళీ చేయించి, అడవి సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేసి, బలగాలను వెనక్కి రప్పించాలి. ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలి. ఈ రోజు బూటకపు ఎన్కౌంటర్లో మరణించిన నంబాల కేశవరావు, మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులకు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ విప్లవ జోహార్లు ప్రకటిస్తుంది. ప్రభుత్వం చేస్తున్న ఈ నరమేధాన్ని ప్రజలూ, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి పి.సూర్యం కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సోదా రామకృష్ణ



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని మహదేవ్ కన్వెన్షన్ హాల్ లో బైరపాటి లక్ష్మీ-నర్సింగ్ గార్ల కూతురు శిరీష-వంశీ, డీసీఆర్ ఫంక్షన్ హాల్ లో గుర్రం కిషన్ కూతురు వివాహ కార్యక్రమంలోఎంఎన్ రావు ఫంక్షన్ హాల్ లో కూరగాయల మార్కెట్ మాజీ చైర్మన్ ఏకు స్వరూప-బుచ్చయ్య కూతురి వివాహ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు సోదా రామకృష్ణపాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, ఏకు రాజు, గోవింద సురేష్, గూడెం సదానందం, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి, బొచ్చు జితేందర్, మునిగంటి విష్ణువర్ధన్, బొచ్చు మోహన్, బొచ్చు అనంత్ బొచ్చు సంపత్ ఒంటేరు వరుణ్, మడికొండ సంపత్, జూపాక కిషన్, శ్రీను పాల్గొన్నారు.

# ఝాన్సీ రెడ్డిని విమర్శించే అర్హత బీఆర్ఎస్ కు లేదు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** నిస్వార్థంగా ప్రజాసేవ కోసం పాలకుర్తికి వచ్చిన ఝాన్సీ రెడ్డిని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర రావు, బిల్లా సుధీర్ రెడ్డిలు అన్నారు. ఝాన్సీ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లతో కలిసి వారు మాట్లాడారు. ఎర్రబెల్లి రాజకీయ ప్రస్థానం మొత్తం డాక్టర్ రాజేందర్ రెడ్డి,ఝాన్సీ రెడ్డి దంపతుల సహకారంతోనే కొనసాగిందని, ఆయన బరిలో ఉన్న ప్రతి ఎన్నికల్లో వారు ఆర్థిక సహాయం చేసిన మాట విస్మరించరానిదన్నారు. ఝాన్సీ రెడ్డి దంపతుల సహాయం పొంది వారిపైనే విషం చిమ్మడం సిగ్గుచేటన్నారు. డబ్బులు తీసుకున్నది నిజం కాదని దయాకర్ రావు నిరూపించగలడా అని ప్రశ్నించారు. సహాయం పొందినప్పుడు గుర్తుకు రాని పౌరసత్వం విషయం ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు.

# ఎల్సీ యాప్ తో ఎన్నో ఉపయోగాలు

## టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, నక్కలగుట్ట :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, నక్కలగుట్ట, విద్యుత్ భవన్, కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి 16 సర్కిళ్ల డీఈ, ఏడీఈ, ఏఈ ఆపరేషన్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, 16 సర్కిళ్ల పరిధిలో తప్పనిసరిగా ఎల్సీ ( లైన్ క్లీయరెన్సు ) యాప్ ఉపయోగించి ఎల్సీలు తీసుకోవాలని డీఈ, ఏడీఈ, ఏఈలను ఆదేశించారు. ఎల్సీ యాప్ ముఖ్య ఉద్దేశ్యం విద్యుత్ ప్రమాదాలను ఆరికట్టడడానికి, విద్యుత్ సిబ్బంది పని చేసే సమయంలో ఒక ప్రణాళిక ప్రకారం సమన్వయంతో అత్యంత సాంకేతికంగా ఉండేందుకు ఈ ఎల్సీ యాప్ తీసుకువచ్చామన్నారు. మానవ తప్పిదాలను పూర్తిగా నివారించడానికి అని స్పష్టం చేశారు. అనవసరమైన ఎల్సీలు తగ్గించవచ్చని చెప్పారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. ఒక ఫీడర్ పై పదేపదే ఎల్సీలు తీసుకోకుండా సమన్వయం తో ఒకే సమయంలో తీసుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తద్వారా అంతరాయాల సమయం వినియోగదారులకు గణనీయంగా తగ్గుతుందన్నారు. మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా వినియోగదారులకు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డైరెక్టర్లు టి.మధుసూదన్, సీఈలు రాజుచౌహాన్, అశోక్, జీఎంలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించండి

## పార్టీ సీనియర్ నేత అంబాల రాజు వినతి



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** స్థానిక మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించాల్సిందిగా మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు కోరారు. జమ్మికుంట పట్టణంలోని శంకర్ నందన్ గార్డెన్స్ లో మంగళవారం జరిగిన స్థానిక సంస్థల సన్నాహ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబులకు తన ప్రొఫైల్ అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పటి సీఎల్పీ నేత దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పాత కమలాపూర్ నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీకి తను వాల్ పెయింటింగ్స్, బ్యానర్ రైటింగ్ ల ద్వారా సేవలు అందజేశానని, అలాగే తను అప్పటి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వంశీచందర్ రెడ్డి ఉన్న టైంలో జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, అప్పటి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రస్తుత రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ కుమార్ యాదవ్ ఉన్న టైంలో హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా యువజన కాంగ్రెస్ ద్వారా అనేక పార్టీ కార్యక్రమాలతో పాటు సామాజిక కార్యక్రమాలు చేశానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం, జమ్మికుంట మండల ఆడ్తి, దాడువాయి సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొనగంటి శారద మల్లయ్య, జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వీరమనేని పరుశురాం రావు, కాంగ్రెస్ కమిటీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు తోట స్వప్న, సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, మొలుగురి సదయ్య, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకమల్ల అశోక్, చెరుకు సంపత్, వానరాశి జాను, రాసపల్లి సదానందం, రాసపల్లి బంగారి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడి చేసిన మాజీ ఎంపీటీసీని శిక్షించాలి

## ◆ బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, గణపురం :** కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళలపై బుర్రకాయల గూడెం మాజీ ఎంపీటీసీ కాల్యా సాగర్ తోపాటు కుటుంబ సభ్యులు దాడి చేసి గాయపరచడాన్ని ఖండిస్తూ, నిందితులను కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం బుర్రకాయల గూడెం గ్రామంలోని కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళలను వారు పరామర్శించి దాడి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవనజ్యోతి ఐకేపీ కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళలకు ప్రభుత్వం కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేసిందని, వాళ్లు సెంటర్ లో ధాన్యం కాంటాలు పెడుతున్న క్రమంలో మాజీ ఎంపీటీసీ సాగర్ కుటుంబ సభ్యులు మహిళలపై దాడి చేసి తీవ్రంగా గాయపరచారన్నారు. ఈ దాడిలో ఆకుల రేణుక అనే మహిళకు తీవ్ర గాయాలు కాగా ఆమెను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారన్నారు. మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ నాన దుర్భాషలాడడని పేర్కొన్నారు. అధికార పార్టీ అండ దండలు చూసుకొని ఎంపీటీసీ కుటుంబం బరితెగించి దాడులకు దిగుతుందన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎంపీటీసీ సాగర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గుండాగిరి చేస్తున్న సాగర్ పై రౌడీ షీట్ ఓపెన్ చేయాలన్నారు. దాడి చేసిన వారందరిని కఠినంగా శిక్షించాలని మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం మంజూరు అయినప్పటికీ గత రెండు మూడు రోజులుగా గొడవలు జరుగుతున్నప్పటికీ జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మహిళలకు న్యాయం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు బీజేపీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. బీజేవైఎం రాష్ట్ర నాయకులు మంద మహేష్, మండల నాయకులు సోమ దామోదర్, మాదాసు మొగిలి, ప్రవీణ్, కొనుగోలు సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# రైతుల ఐక్యతే వారి హక్కులకు బలమైన ఆధారం




## ◆ షార్ట్ ఫిలిం ఆవిష్కరణ సభలో జస్టిస్ చంద్రకుమార్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా జరిగిన రైతాంగ పోరాటం ప్రపంచాన్ని ప్రభావితం చేసింది. ఈ ఉద్యమం కారణంగా కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. ఇది రైతుల ఐక్యత శక్తిని చూపించిందని రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ అన్నారు. వారు వరంగల్ నగరంలోని అబ్బనికుంటలో తెలంగాణ రైతు సంఘం భవనంలో జరిగిన షార్ట్ ఫిలిం ఆవిష్కరణ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన “రైతు హక్కుల కోసం” అనే షార్ట్ ఫిలిం సిడిని జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ విడుదల చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ, వ్యవసాయరంగం దేశంలో 75 శాతం మందికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నప్పటికీ, నేడు అది తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు. మారుతున్న సాంకేతికత, నాగరిక విలువలకు అనుగుణంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు సుదీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించడంలో విఫలమయ్యాయని చెప్పారు. దీని వల్ల వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కూడా మూతపడుతున్నాయని, లక్షలాది కార్మికులు నిరుద్యోగులుగా మారుతున్నారని పేర్కొన్నారు.రైతులు తమ హక్కులను సాధించాలంటే, గ్రామస్థాయిలో గ్రామ కమిటీలు, మండల స్థాయిలో మండల కమిటీలు, జిల్లా స్థాయిలో జిల్లా కమిటీలు ఏర్పాటు చేసి పార్టీలకతీతంగా ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని రైతు సంఘాల నాయకులు సభలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లాపురం దామోదర్ (సిడీ డైరెక్టర్), సోమిడి శ్రీనివాస్ (తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు), ఓదెల రాజన్న (జిల్లా ప్రధాన కార్యదర్శి), ఈర్ల పైడి (రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి), ఎండీ హుస్సేన్ (సేంద్రియ వ్యవసాయ సలహాదారు), జిల్లా కమిటీ సభ్యులు ఊరటి అంశాల రెడ్డి, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, రేముడాల దామోదర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, నల్ల విజేందర్, సిరుల రవీందర్, మోకిడి పేరయ్య, జెండా అంబయ్య, సోమిడి సాంబయ్య, బరుపటి రవీందర్, తోట రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## ◆ హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండలంలోని గూడెప్పాడ్, తిరుమలగిరి గ్రామపంచాయతీలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం సందర్శించారు. గూడెప్పాడ్ గ్రామపంచాయతీలో రూ. 16 వేల వ్యయంతో ఉపాధి హామీ నిధుల ద్వారా చేపట్టిన అజోల్ల నిర్మాణాన్ని, లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన పశువుల పాకను పరిశీలించి రైతుతో మాట్లాడి ఇట్టి నిర్మాణాలను ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. తదుపరి తిరుమలగిరి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశాన్ని సందర్శించి వారితో ముచ్చటించారు. ప్రతిరోజు ఉదయాన్నే పని ప్రదేశానికి వచ్చి కొలతల ప్రకారం 307 రూపాయలు ప్రతి రోజు వచ్చే విధంగా పనిచేయాలని సూచించారు. ఇంకా మీకు వ్యక్తిగత పనులైనటువంటి ఫారంపాండ్, పశువుల పాక, ఇంకుడు గుంతలు, పండ్ల తోటల పెంపకం, నాడేపు కంపోస్ట్, పౌల్ట్రీ షెడ్లు మొదలైన పనులు ఉపాధి హామీ ద్వారా చేపట్టే అవకాశం ఉన్నందున ఈ అవకాశాన్ని సన్న చిన్న కారు రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మేన శ్రీను, జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ విమల, ఏపీవో రాజిరెడ్డి, డీటీ భాస్కర మూర్తి, డీటీసీ శ్రీధర్, ఈసీ రాము, టీఏ సురేష్, పంచాయతీ కార్యదర్శులు క్రాంతి కుమార్, అనూష, శ్వేత, జీపీ సిబ్బంది రాజేశ్వరరావు, రాంబాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మెరుగైన వైద్య సేవలు అందించాలి..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యాధికారులకు సూచించారు.ఆరోగ్య కేంద్రం పరిసరాలను సందర్శించి అవుట్ పేషంట్ రోగులతో కలెక్టర్ మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ కార్యాలయాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సిబ్బంది హాజరు పట్టికను, స్టాక్ రిజిస్టర్, మెయింటెనెన్స్ రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, మెడికల్ ఆఫీసర్ స్వాతి, ఏపీవో రాజిరెడ్డి, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోహన్‌లాల్‌కు బర్త్‌డే కానుక

## కన్నప్ప నుంచి పోస్టర్ విడుదల

మలయాళంలో వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లను అందుకుంటున్నారు సూపర్ స్టార్ మోహన్ లాల్. ఆయన  నటిస్తున్న చిత్రాలన్నీ కూడా వరుసగా 200 కోట్ల వసూళ్లతో అదరగొడుతున్నాయి. ఇక త్వరలోనే మంచు విష్ణు  డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' తో ఆడియన్స్ ముందుకు రానున్నారు మోహన్ లాల్.  'కన్నప్ప' నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో ట్రెండిరగ్ అవుతున్న సంగతి తెలిసిందే. క్యారెక్టర్ పోస్టర్‌లు, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. అయితే జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ చిత్రం నుంచి తజాగా అందరినీ ఆకట్టుకునే అప్డేట్‌ను వదిలారు. ఈ రోజు మోహన్ లాల్ పుట్టిన రోజు (మే 21) సందర్భంగా కన్నప్ప నుంచి గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో మోహన్ లాల్ స్క్రీన్ ప్రెజెన్స్, కనిపించిన తీరు అన్నీ అద్భుతంగా ఉన్నాయి. గూస్ బంప్స్ తెప్పించేలా ఈ గ్లింప్స్‌ను కట్ చేశారు. దీని బట్టి చూస్తే, కిరాత పాత్రలో మోహన్‌లాల్ ప్రెజెన్స్, యాక్టింగ్ అందరినీ ఆకట్టుకోవడం కాయం. ఈ చిత్రంతో మళ్లీ ఆడియెన్స్‌పై తన ముద్రను వేసేలా కనిపిస్తున్నారు. దైవిక శక్తితో ముడిపడి ఉన్న కిరాత అనే పాత్రను మోహన్‌లాల్ పోషించారు. ప్రస్తుతం విష్ణు మంచు, కన్నప్ప టీం ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉండగా, ఇప్పటికే యూఎస్ టూర్‌ను పూర్తి చేశారు.



# జూన్ 5న కమలహాసన్ థగ్‌లైఫ్ విడుదల

## ఆగస్ట్‌లో ఓటిటిలోకి అంటూ అప్పడే ప్రచారం

కమల్ హాసన్ నటించిన తాజా చిత్రం 'థగ్ లైఫ్'. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం కాంపౌండ్ నుంచి వస్తోన్న ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హీరో మాత్రమే కాదు నిర్మాత కూడా. ప్రొడక్షన్ హౌస్ రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్స్, దర్శకుడు మణిరత్నానికి చెందిన మద్రాస్ టాకీస్, ఉదయనిధి స్టాలిన్‌కు రెడ్ జెయింట్ ఫిలింస్ మీద సినిమా రూపొందింది. ఇక.. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన రాగా. ఈ చిత్రం జూన్ 5న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ డేట్ గురించి కమల్ హాసన్ క్లారిటీ ఇచ్చారు. రీసెంట్ గా ఓ మీడియాతో ముచ్చటించగా.. ఓటీటీలోకి ఎప్పుడు వస్తుంది? అంటే.. 'ఆగస్టు వరకు వెయిట్ చేయాలి. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత మాత్రమే మా సినిమా ఓటీటీ లోకి వస్తుంది' అని కమల్ హాసన్ స్పష్టం చేశారు. కాగా ఈ 'థగ్ లైఫ్' ఓటీటీ హక్కులను ఇంటర్నేషనల్ ఎ ౕ లాట్‌ఫార్మ్ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోగా. తమిళం తో పాటు తెలుగు, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ చేయనున్నారట.




# అవకాశాలు రాకుండా తొక్కేశారు

## దర్శకుడు త్రివిక్రమ్‌పై పూనమ్ విమర్శలు

ఒకప్పటి పాపులర్ నటి పూనమ్ కౌర్ ఇటీవల వివాదాలతో వార్తలలో నిలుస్తుండడం మనం చూస్తూ ఉన్నాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్‌లని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో ఆసక్తికర కామెంట్స్ చేస్తూ ఉంటుంది. గతంలో త్రివిక్రమ్‌పై పూనమ్ కౌర్ సంచలన కామెంట్స్ చేయగా, ఇప్పుడు దానిపై మరోసారి స్పందించి వార్తలలో నిలిచింది .నేను గతంలో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. మెయిల్ ద్వారా కంప్లైంట్ చేశాను. రa ౕ ానీ్స గారితో మాట్లాడాను, కాని తర్వాత ఆమెని కలవలేకపోయిను. ఆమె బిజీగా ఉన్నారని, డిస్టర్బ్ చేయొద్దని చెప్పారు. అందుకే కలవలేకపోయాను. నేను త్రివిక్రమ్ శ్రీనివాస్ మీద కంప్లైంట్ చేశాను. రాజకీయ అండదండలతో ఎవరైతే తప్పించుకుంటున్నారో అతడి మీద ఫిర్యాదు చేశాను.. మెయిల్ చేసినట్టుగానే ఉమెన్ టీంతో నేను మాట్లాడతాను.. థాంక్యూ అని పూనమ్ పోస్ట్ వేసింది. తన వద్ద ఆధారాలు ఉన్నాయంటూ రa ౕ ానీ్సతో చాట్ చేసిన స్క్రీన్ షాట్లను కూడా ఆమె బయటపెట్టారు. ఈ క్రమంలో మరోసారి వీరి వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబుని పూనమ్ కలవగా, అందుకు సంబంధించిన ఫొటో నెట్టింట వైరల్ అయింది. ఆ ఫొటో చూసి త్రివిక్రమ్‌తో సమస్య సమసిపోయిందని , అందుకే కూటమి ప్రభుత్వంలో పవన్ ఉన్నా కూడా చంద్రబాబుని కలిసింది అని అంతా అనుకున్నారు. కాని ఇప్పుడు ఆమె పోస్ట్‌లు చర్చనీయాంశంగా మారాయి. మలయాళ ఇండస్ట్రీ, మీటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్న టైంలోనే పూనమ్ కౌర్ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌పై సంచలన ఆరోపణలు చేశారు. సినిమా అవకాశాల పేరుతో తనను ఛీట్ చేశారని.. ఇండస్ట్రీలో ఎదగకుండా తొక్కేశారని పూనమ్ పెద్ద ఎత్తునే విమర్శలు చేసింది. మాలో కూడా ఈ విషయంపై ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. అయితే దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాజకీయంగా తనని ఇబ్బందికి గురి చేశారని, అందుకే అప్పట్లో వదిలేశానని చెప్పింది.





# అనుష్క ఘాటీకి వరుస అవాంతరాలు

## విడుదల ప్లాన్ జూలైకి వాయిదా

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ మూవీలో తమిళ హీరో విక్రమ్ ప్రభు కీలక పాత్ర పోషిస్తుండగా. ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంట్టంల్గ□న్మెంట్స్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. ఇక ఇప్పటి వరకు అనుష్కను జేజమ్మ, దేవసేన వంటి పవర్ ఫుల్ రోల్స్ చూసినప్పటికి.. మొట్టమెదటి సారిగా ఆమెను వయలెంట్ రోల్‌లో చూపించే క్రెడిట్ క్రిష్ జాగర్లమూడికి దక్కింది. దీంతో అనుష్కని తెరపై ఎప్పుడు చూస్తామా.. అని అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ పై..వార్తలు వినపడుతున్నాయి. మొదట ఏప్రిల్ 18న ఈ మూవీ రిలీజ్ చేయాలని దర్శక నిర్మాతలు ప్లాన్ చేసినప్పటికి, కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడిరది. ఇప్పుడు ఈ సినిమాను జూలై రెండో వారంలో తీసుకు రావాలని ప్లాన్ చేస్తున్నారట. కానీ జూన్‌లో రిలీజ్ డేట్స్ ఖాళీ లేవు. మొదటి వారం కమల్ హాసన్ 'థగ్ లైఫ్', రెండో వారం పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు', మూడో వారం ధనుష్ 'కుబేర', నాలుగో వారం విష్ణు మంచు 'కన్నప్ప' వంటి వరుస పాన్ ఇండియా సినిమాలు లైన్ లో ఉన్నాయి. జూలై మొదటి వారంలో విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' రిలీజ్ కు రెడీ అయింది. అంటే జూలై రెండవ వరం స్లాట్ ఖాళీగా ఉందన్నమాట. అందుకే అప్పుడు విడుదల చేయాలని ప్లాన్ చేశారట. మరి జూలై రెండో వారంలో అయిన 'ఘాటీ' కి సోలో రిలీజ్ దక్కే అవకాశం ఉందంటారా..?

# వర్షాలతో అప్రమత్తమైన ప్రభుత్వం

- ధాన్యం తడువకుండా చర్యలు చేపట్టాలంటూ హుకుం
- ఖిలా వరంగల్, పర్వతగిరిలోని కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో ఒక్కసారిగా మారిన వాతావరణ పరిస్థితులతో ప్రభుత్వం అప్రమత్తమైంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడువకుండా చర్యలు చేపట్టాలంటూ హుకుం జారీ చేసింది. ఈ మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం వరంగల్ జిల్లా పరిధిలోని ఖిలా వరంగల్ మండలం తిమ్మాపూర్, నక్కలపల్లి రోడ్డులోని పద్మావతి ఇండస్ట్రీ, మహాలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్, పర్వతగిరి మండలం కొంకపాక, చౌటపల్లి, జమాల్పూర్ గ్రామాల్లోని పాడి ప్రొక్యూర్మెంట్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్లనుంచి వచ్చిన ధాన్యాన్ని లారీ ట్రాన్స్ పోర్ట్ ల ద్వారా త్వరగా దిగుమతి చేయాలని మిల్లర్లను ఆదేశించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే ఆరబెట్టడంతోపాటు తడి ఆరిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు చేర్చేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఓ నీరజ, డీఎం సివిల్ సప్లై అధికారి సంధ్యారాణి, మిల్లర్ల యజమాన్యం, సంబంధిత పీపీ సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడల్లో రాణించిన మహిళ కానిస్టేబుల్

## అభినందించిన సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ వాయిస్, క్రైం :** జాతీయ స్థాయి ఫెన్సింగ్ క్రీడలో రాణించిన ఆర్మ్యూడ్ రిజర్వ్ మహిళా కానిస్టేబుల్ జి.స్పందనను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్యూడ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆమె గత నెల పంజాబ్ రాష్ట్రంలోని జలందర్ నిర్వహించిన మొదటి ఆల్ఇండియా పోలీస్ కబడ్డీ క్లస్టర్ 2024-25 క్రీడా పోటీల్లో ఫెన్సింగ్ క్రీడలో సినియాన్ ఉమెన్స్ టీం ఫాయిల్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన స్పందనను ఆయన అభినందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే పోలీస్ సిబ్బందికి పూర్తి సహకారాన్ని అందించడం జరుగుతుందన్నారు. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సహకాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి, ఏఆర్ ఏసీపీ అంతయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీకి ఘన నివాళి

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ఎంజీఎం సర్కిల్లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. టెక్నాలజీ రంగాన్ని గ్రామ స్థాయిలో విస్తరించిన మహా నేత అన్నారు. గాంధీ కుటుంభం దేశం కోసం ప్రాణాలర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మావతి-భాస్కర్, టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, పీసీసీ కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్, మబ్బు ప్రవీణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాషపాక సదానందం, మడిపల్లి కృష్ణ, సకినాల రజనీకాంత్, కత్తెరశాల వేణుగోపాల్, జారతి రమేష్, నారగోని స్వప్న, మురళి కార్పొరేటర్లు తేజస్వి శిరీష్, వస్కుల బాబు, కావేటి కవిత, బాల్నే సురేష్, భోగి సువర్ణ, సురేష్, గుండు చందన, పూర్ణచందర్, ముష్కమల్ల అరుణ, సుధాకర్, పోషాల పద్మ, స్వామి, కాంగ్రెస్ నాయకులు కురిమిళ్ళ సంపత్, మమ్మద్ యాకూబ్ పాషా, మోసిన్, సతీష్, కేడాల పద్మ, జనార్ధన్, కత్తెరసాల శ్రీధర్, కోడెం శివకృష్ణ, జన్ను జీవన్, ధనలక్ష్మి, రాజమణితోపాటు సుమారు 200 మంది పైగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మారణహోమాన్ని ఆపాలి

- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
- శాంతి చర్చల కమిటీ చైర్మన్ జస్టిస్ చంద్ర కుమార్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** పీడిత ప్రజల విముక్తి కోసం గత అర్ధ శతాబ్దం నుంచి పోరాటం చేస్తున్న మావోయిస్టులతో ప్రభుత్వం చర్చలు జరిపి వెంటనే కాల్పులు విరమణ పాటించాలని శాంతి చర్చల కమిటీ చైర్మన్ జస్టిస్ చంద్ర కుమార్ డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని హరిత కాకతీయ హోటల్ లో బుధవారం శాంతి చర్చల కమిటీ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో జైసింగ్ రాథోడ్ అధ్యక్షతన జరిగిన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో జస్టిస్ చంద్ర కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మధ్య భారతదేశంలో పోలీసులకు నక్సలైట్లకు మధ్య జరుగుతున్న అంతర్ యుద్ధంలో సామాన్య ప్రజలు, అమాయక ఆదివాసీలు మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలల పాప, గర్భవతి, ఆహారం కోసం అడవికి వెళ్లిన ఆదివాసీలు అసువులు బాస్తున్నారన్నారు. రాజ్యం తరుపున పోలీసులు సైతం మరణించడంతో ఆయా ప్రాంతాలు నెత్తురోడుతున్నాయన్నారు. చనిపోతున్న వారిలో ఎవరు మావోయిస్టులో, ఎవరు ఆదివాసీలో తెలియని స్థితి నెలకొన్నదన్నారు. ఈ మారణహోమాన్ని గమనించిన శాంతి చర్చల కమిటీ అభ్యర్థన మేరకు మావోయిస్టు పార్టీ కాల్పులు విరమణ చేసి శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారని, కేంద్ర ప్రభుత్వం మాత్రం స్పందించకుండా దాడులను మరింత పెంచి సామాన్య ప్రజలను సైతం నిష్కారణంగా చంపేస్తున్నారని ఆరోపించారు. కాల్పుల విరమణ స్థితిలో ఉన్నవాళ్లను చుట్టుముట్టి చంపేయడం చాలా దుర్మార్గమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో శాంతి చర్చల కమిటీ రాష్ట్ర సభ్యుడు సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, చుంచు రాజేందర్, అనిక్ సిద్ధికి, చిల్ల రాజేంద్రప్రసాద్, బొట్ల భిక్షపతి, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, న్యాయవాదులు అబ్దుల్ నబీ, పందుగ శ్రీనివాస్, ఆదినారాయణ, దొమ్మటి ప్రవీణ్ కుమార్, కోండ్ర నర్సింగరావు, మిద్దేపాక ఎల్లన్న, బానోతు మంగీలాల్, ఉదయ్ సింగ్, డాక్టర్ జగదీష్, ముంజాల భిక్షపతి గౌడ్, రాదండి దేవేందర్, నున్న అప్పారావు, సూరం నిరంజన్, ఐతం నగేష్, నలిగింటి చంద్రమౌళి, సింగారపు అరుణ, పోతరాజు లక్ష్మీనారాయణ, బౌషెట్టి వెంకన్న, కందుకూరి దేవదాసు, యాకయ్య, వలపదాసు కుమార్, ఆర్ వి చలం, లాజరస్, కల్లెపెల్లి సుభద్ర, వెంకట నాయక్, మర్రి మహేష్, ధబ్బకట్ల సుమన్, పళ్ళకొండ హరికుమార్, చాగంటి కిషన్, ఎర్ర విజయ్, మంగీలాల్ నాయక్, మాన్ సింగ్, బిరుదురాజు శ్రీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# యుద్ధప్రాతిపదికన డిసిల్టింగ్

## క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వర్షాలు ముంచుకొస్తున్న నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన డిసిల్టింగ్ పనులు పూర్తి చేయాలని వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. హనుమకొండ పరిధిలోని నయీం నగర్ నాలా బ్రిడ్జి, మంగలి వాగు బ్రిడ్జి నాలాలో చేపట్టిన డిసిల్టింగ్ తీరును బుధవారం ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సమర్థవంతంగా పనులు పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. గత సంవత్సరాన్ని దృష్టి పెట్టుకొని వర్షాకాలం ప్రారంభం కాకముందే పనులను పూర్తి చేయాలన్నారు.



# స్ట్రెస్ మేనేజ్మెంట్ పై శిక్షణ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో బుధవారం సైకాలజిస్ట్, మోటివేటర్ డాక్టర్ బరుపాటి గోపి ఆధ్వర్యంలో యాభై పాఠశాలలకు చెందిన ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులకు స్ట్రెస్ మేనేజ్మెంట్, భావోద్వేదాలను ఏ విధంగా నియంత్రించుకోవాలి అనే అంశం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ డీఈఓ పర్యవేక్షణలో డీఆర్పీలుగా పెద్దిరాజు, శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బరుపాటి గోపి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు స్ట్రెస్ కు గురికాకుండా ఉపాధ్యాయులు పాటించాల్సిన నియమాలను వివరించారు. విద్యార్థులు మగతగా కనిపించిన వెంటనే ఉపాధ్యాయులు చొరవ చూపి వారిలో ఉన్న ఆత్మ న్యూనతా భావాన్ని తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.

# రాగల మూడు రోజులు వర్షాలు

## అప్రమత్తంగా ఉండాలంటూ సీఎం సూచన

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ఆదేశించారు. ఇక వాతావరణశాఖ ప్రకారం మరో రెండు రోజులు వర్షాలు పడతాయన్న కారణం చేత సీఎం అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com